50th Yea of Publication    స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No. M. M. 13.

పడిప్రతి 50 పైసలు

శుక్రవారం 4-1-1980

అన్నిరకముల ఇనుపసామానులు, కమ్ములు, బండిపట్టాలు, ఆంగ్లేర్లు మరియు చీలలు, పైపులు, హాంప్ పంపులు, పారలు, పలుగులు వగైరాలకు విచ్చేయండి.

రామా స్టీల్స్
(హోల్ సేల్ ఇనుప వ్యాపారుల)
(ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్ వద్ద)
నెల్లూరు-3 ఫోన్ : 2017

# జమీన్ రైతు

శ్రీ వెంకటేశ్వర
ఫోటోస్టాట్
కాపీయింగ్ సెంటర్
స్టోన్ హౌస్ పేట - నెల్లూరు-2
జెరాక్స్ ఫోటో స్టాట్
డూప్లికేటింగ్
టైప్ : తెలుగు, ఇంగ్లీషు
ఫోన్ నెం : 2138
అన్నిరకములైన డాక్యుమెంట్లు, మార్కుల జాబితాలు, లైసెన్సుల మొదలగునవి కాపీలుతీసి ఇవ్వబడును

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51    సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి    సంచిక 1




## ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థులకే మీ ఓటు

## హస్తం గుర్తుమీదనే మీ ముద్ర

— అభ్యర్థులు —

ఒంగోలు : పు. వెంకటరెడ్డి ★ నెల్లూరు : డి. కామాక్షయ్య ★ తిరుపతి : పి. పెంచలయ్య

[నెల్లూరుజిల్లా కాంగ్రెస్ (ఐ) కమిటీ]

# దేశంలో ఇందిరా కాంగ్రెస్‌దే పైచేయి!

వరుసగా రాదుమాట పాటిస్తారని చెబితే, ఈసారి కాంగ్రెస్ ఐ కి మంచి మెజారిటీ లభించి తీరాలి. ఎన్నికల గణాంకాలలో

**ఎన్నికల ముచ్చట్లు**

తలపండిన పండితులు, రాజకీయ పరిశీలకులు సైతం కాంగ్రెస్ ఐ ఆధిక్యతను ఊహించగలుగుతున్నారు. అంతెందుకు? కాంగ్రెస్ ఐ కి బద్ధ విరోధులైనవారు, ఇందిరాగాంధీతో ఉత్తర ధ్రువం దక్షిణ ధ్రువంగా ఉండేవారుకూడా ఈ జోస్యమే చెప్తున్నారు.

ఐతే దీనికొక తోకతగిలించక పోవడం లేదు. కాంగ్రెస్ ఐకి మంచి మెజారిటీ రావడం వరకు తథ్యమేనట కానీ, ప్రభుత్వాన్ని నెలకొల్పేందుకు కావల్సిన స్పష్టమైన మెజారిటీ రాకపోవచ్చునట.

—కొరవ 8వ పేజీలో

# ఆంధ్రలో మార్పేదైనావుంటే అది ఇం.కాం.కు అనుకూలంగాని జనతా, లోక్‌దళ్‌కు కాదు!

మన రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలలో మార్పు వుండడానికి కొత్తగా ఏర్పడిన కారణాలేమైనా వున్నాయా? ఇందిరా కాంగ్రెస్‌లో బలహీనులు, ఊరుపేరు లేని వారు. పెద్ద పేరున్న అభ్యర్థులున్నారు. జనతా, లోక్‌దళ్, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలలో నాయకులు, ప్రజలతో నిత్య సంబంధం కలవారు, మచ్చలేనివారు ఉన్నారు. అర్హతలు, యోగ్యతలు తీసుకుంటే అందులో ఇందులో కూడా వున్నారు. కాని ఇవన్నీ పరిగణనకు రావడంలేదు; వ్యక్తిగతంగా అభ్యర్థుల ముఖంచూసి ఓటు వేయడంలేదు. ఇందిరా కాంగ్రెస్‌కు సంబంధించినమట [illegible] పార్టీ [illegible]. కొన్ని నియోజకవర్గాలలో అభ్యర్థుల శక్తిగలిగినంత కొంత [illegible] చూపవచ్చు. కాని [illegible] ఇందిరా కాంగ్రెస్, దాని వ్యతిరేకపార్టీలు అన్న ధోరణిలోనే ఓటర్లు ఆలోచిస్తున్నారుకాని, [illegible] చెక్కుచెదరకపోవడంలేదు. [illegible] పార్టీల పట్ల ఇలా వైఖరిలో మార్పు వస్తే తప్ప ఎన్నికల ఫలితాలలో మార్పు వుండడానికి వీలుండదు.

77 ఎన్నికల్లో [illegible] కాంగ్రెస్‌కు 41 స్థానాలు [illegible] గెల్చిన తేలే అయింది తమ [illegible] ఆ కీర్తి రాష్ట్రనాయకులకు [illegible] [illegible]కోవచ్చు. కాని అలాంటి వ్యక్తిగత ఇందిరా వ్యామోహం [illegible]. అప్పుడు ఇం. కాం. అభ్యర్థులు ప్రతిష్ఠవారే వుండినారు; [illegible] ప్రభుత్వం ప్రతికూలంగావుండింది; [illegible] గెలవగలమనే [illegible] కాలేదు. [illegible] రాజకీయంగా [illegible] మార్పు [illegible] జనతాలకు [illegible] ఇందిరాగాంధీ వ్యామోహం [illegible] తరగిపోతే [illegible] మెరుగు [illegible] అమాయకంగా అన్నట్లు

—కొరవ 10 పేజీలో

## భవిష్యత్తు గుప్తపడిన నాయకులు

నిన్న (3 తేది) దేశవ్యాప్తంగా 238 నియోజకవర్గాలలో పోలింగు జరిగింది. అంటే ఆ నియోజకవర్గాలలో పోటీచేసిన అభ్యర్థుల జయాపజయాలు పోలింగ్ పెట్టెలలో భద్రంగా గుప్తపడివున్నాయన్న మాట.

వారిలో ప్రముఖ అభ్యర్థుల ముగ్గురిలో ఇద్దరి — ఇందిరాగాంధీ, చరణ్‌సింగ్ — భవిష్యత్తు తేలిపోయింది; ఇకమనకు తెలియడమే మిగిలివుంది. అది 6 తేది అర్ధరాత్రికి తెలియవచ్చు.

3 తేదీ జరిగిపోయిన పోలింగులో బహుగుణ, వాజపాయి, స్టీఫెన్, త్రిపాఠీ, రాజ్‌నారాయణ్, వై.బి. చవాన్, వి.సి.శుక్లా వగైరా ప్రముఖులు కూడా వున్నారు.




రెండేళ్ళక్రితం ఆగిపోయిన
చైతన్యరథం
ఇన్నాళ్ళకు మళ్ళీ సాగుతూంది
ప్రగతిపథం

ఈ దేశం బాగుపడాలంటే
ఈ జాతి ముందుకు సాగాలంటే

ఇందిరాగాంధీ నాయకత్వమే శరణ్యం

ఆ మహానాయకత్వానికి బలంచేకూర్చే
అభ్యర్థి
తిరుపతి పార్లమెంట్
నియోజకవర్గంలో
పోటీచేస్తున్న

పి. పెంచలయ్య





హస్తం గుర్తుమీద
మీ ఓటు ముద్రవేసి
ఆయన్ను గెలిపించ ప్రార్థన.

( Space Donated )



సాగితేనే బండి.
సాగకపోతే మొండి.

మొండి బండిని
లొంగదీయడమే
మా వ్యాపార లక్ష్యం.

చెడిన బడికి మరమ్మత్తు
మాసిన వాహనానికి మెరుగు
రెండింటికీ మాదే పైచేయి.

కారు, లారీ, ట్రక్, ట్రాక్టర్
రిపేరైనా, సర్వీసింగైనా
సశాస్త్రీయంగా చేసేందుకు
మేం సిద్ధం.

ఒకసారి ఇచ్చిచూడండి, మీకే తెలుస్తుంది.

సంక్రాంతి శుభాకాంక్షలతో

ఎమ్. జి. బ్రదర్స్

ఫోన్స్ : 306 అండ్ 2252

[illegible]మిట్ట - నెల్లూరు

డీలర్లు

మాసీ ఫెర్గూసన్ ట్రాక్టర్లు, టాటా డీసెల్ వెహికల్స్,
ఎన్‌ఫీల్డు మోటార్ సైకిల్స్, అంకో బ్యాటరీలు.

# మార్క్సిస్టుకు ఓటివ్వడమంటే మీ ఇంటికి మీరు నిప్పు పెట్టుకోవడమే!

ఇది వ్రాస్తున్న సమయానికి పోలింగుకు మరొక్క ఐదు రోజులు మాత్రమే వ్యవధివుంది. ఆరోజు ఓటర్లందరూ పోలింగు బూతులవద్ద గుమికూడివుంటారు; తాము అనుకున్న అభ్యర్థికి ఓటువేయడా నికి. అయినా నెల్లూరులో పరిస్థితి 'చల్లచల్ల' గానే కనపడుతున్నదికాని, పోటీవున్నట్టు, ఎలక్షన్ జరగబోతున్నట్టు అనిపించడమే లేదు. ఇందిరాకాంగ్రెస్‌వారి ప్రచార ఆర్భాటము, సభలు, ఉత్సవాలు, వర్కులనలు చూస్తే పీళ్ల వ్యయుప్రయాసలు అనవసరం అనిపిస్తున్నది. ఈవిషయం ఆనాయకులతో ఈ రచయిత అన్నారుకూడా. నిజం చెప్పాలంటే ఇంకా నీడతో పోరాటం జరుపుతున్నదాలనిపిస్తున్నది. ఇంత స్తబ్ధుగా, ఇంత చప్పగా, ఇంత చైతన్యరహితంగా

**✱ మార్క్సిస్టుల నిజరూపం ✱**

గతంలో ఏ ఎన్నికాలేదేమోనని ఈ రచయిత అభిప్రాయం.

నెల్లూరులోనేకాదు, తీవ్రమైన పోటీ వున్న చోటకూడా, దేశవ్యాప్తంగా, ఇట్లనే వున్నదని పత్రికల వార్తలు చెప్తున్నాయి. ఈ పరిస్థితి, ఈపరిణామానికి కారణమేమి? మన రాజకీయ పార్టీలతో విసిగి వేసారి పోయినందువల్ల ప్రజల్లో నిస్పృహా నిరుత్సాహాలు కలగడం కారణమా? లేక ఓటర్ల పరిణతినందారనుటకు నిదర్శనమా? లేదా ఏదైనా ప్రళయానికి ముందు ఆవరించే ప్రశాంతతా? కారణం ఏమైంది పూహించలేకున్నాముకాని, ఈ ఎన్నికల వాతావరణంమాత్రం ఈ ఇరవై ఎనిమిదేళ్ళలో ఈ రచయితకు విచిత్రమైన అనుభవంగా తోస్తున్నది.

ఆటువంటప్పుడు వివిధపార్టీలు, అభ్యర్థుల మంచిచెడ్డలనుగూర్చి పరామర్శించడం అనవసరమాఅనే సందేహం కూడా కలగక పోవడంలేదు. అయినా చెప్పవలసింది చెప్పకతప్పదు.

నెల్లూరులో ఈసారి ప్రధానమైనపోటీ మార్క్సిస్టులది; 'జనతా' అనాథఅయినందున, మార్క్సిస్టులు రెండవ స్థానానికి వచ్చారు. మార్క్సిస్టులు తమకు నియంతృత్వమతశక్తులతో పొత్తుకేదని, ప్రజాస్వామ్యవాదులతోనే తమ పర్దుబాటని ప్రకటనలు చేస్తుంటే నవ్వువస్తుంది ప్రజాస్వామ్యాన్ని గూర్చి మార్క్సిస్టులు పాఠాలుచెప్పడం, లోదేశ్య అహింసను గూర్చి ప్రబోధం చేయడంకాదా? వాళ్ళ దృష్టిలో ఇందిరాగాంధీ నిరంకుశురాలు, జనతాపార్టీ మతతత్వపార్టీ. ఇందిరాగాంధీని నిరంకుశురాలని వాళ్ళు తెగడడాన్ని అర్థం చేసుకోవచ్చు. కేరళలో నంబూద్రిపాద్ ముఖ్యమంత్రిత్వంలో ఏర్పడిన తొలి కమ్యూనిస్టుప్రభుత్వ పతనానికి కారకురాలు

—కొరవ 11వ పేజీలో

# జగ్జీవన్‌రామ్‌ను ప్రధానమంత్రి చేస్తారట- ఎవర్ని నమ్మించడానికి ఈ బూటకపు ప్రచారం?

'ఒక్కసారి మంత్రి జెయ్యి గణనాథా' అన్న తిక్కశంకరయ్య భజనగీతం గుర్తుకొస్తుంది. జనతాపార్టీ ఎన్నికల ప్రచార ధోరణి చూస్తుంటే! ఈసారి తమ పార్టీని గెలిపిస్తే జగ్జీవన్‌రామ్‌ను ప్రధానమంత్రి చేస్తారట. పార్లమెంటు ఎన్నికల్లో జనతా పార్టీకిదొక బ్రహ్మాండమైన 'ప్రణాళిక'గా ప్రచారం జరగడం చూస్తుంటే, నవ్వాలో ఏడవాల్నో అర్థంకావడంలేదు.

దేశంలోని యావత్తు హరిజనజనాళికూ జగ్జీవన్‌రామ్‌ను ఏకైకప్రతినిధిగా ప్రతీకగా పరిగణించి, ఆయన్ను ఢిల్లీ సింహాసనం మీద అలంకరించడంతో హరిజనుల నెత్తిన రత్నాలకిరీటం పెట్టబోతున్నామహో అని జనతావారు ఊరూరా దండోరావేస్తున్నారు; సదరు దండోరా మనల్ని నమ్మమంటున్నారు. ఈ ప్రచారాన్ని నమ్మి జనతాకు ఓటు వేసేంతటి చెవుడుదెగినవారు కూడా ఈ దేశంలో వుంటే, వారికొక్క నమస్కారం చేయడంతప్ప మనం చేయగల్గిందింకేమీలేదు.

ఎన్నికలంటేనే నినాదాలు, హామీలు, వాగ్దానపరంపరలు. 'మేము ఎన్నికైతే దేశానికి ఈ మేలు చేస్తాం, ఆ సంస్కరణతెస్తాం, ఇదంతా త్రివ్వి తలకెత్తుతాం- అని ప్రచారం చేసుకోవడం ఎన్నికల్లో సర్వసాధారణమే. ఐతే ఫలానా వ్యక్తిని- ఆయనెంత గొప్పవాడైనాసరే- ప్రధానమంత్రి చేయబోతున్నాం కాబట్టి

**జనతా బండారం**

మమ్మల్ని గెలిపించండి ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదంగా వుంది. ఈసారి జనతాపార్టీ ఎన్నికల 'ప్రణాళిక'లో ప్రధానమైందీ, ప్రముఖమైందీ ఈ నినాదమే.

ఐతే జగ్జీవన్‌రామ్‌ను ప్రధాని చేయాలనే 'సదుద్దేశం' జనతాపార్టీకి ఎప్పుడు కల్గింది; ఎందుకు కల్గింది, ఎట్లాకల్గింది కొత్తగా లేచినవారికి కాపీ ఈ నినాదం నిజస్వరూపం బయటపడదు. 1977 ఎన్నికల్లో తాను పట్టిందంతా బంగారమై, దేశం మొత్తమ్మీద దాదాపు మూడువందల స్థానాలను గెలుచుకుని, పార్లమెంటులో ఎదురులేని బలం పొందిగల్గినప్పుడు- అప్పుడు జనతాపార్టీ జగ్జీవన్‌రామ్ మీద ప్రేమ, హరిజనులమీద వాత్సల్యం ముంచుకురాలేదు. ఆనాడు జనతా పార్లమెంటరీ పార్టీకి నాయకుని ఎన్నుకునే స్వేచ్ఛనిచ్చివుంటే, జగ్జీవన్‌రామ్ ప్రధాని అయివుండేవారు. కానీ ఈనాడు హరిజనులమీద మొసలి కన్నీరు కారుస్తున్న నాయకులు ఆనాడు దేశంలో దేనికని తెలుసు. జగ్జీవన్‌రామ్‌ను ప్రధాని కానివ్వకుండా చేయడానికి ఎన్ని నాటకాలాడాలో అన్నీ ఆడారు; ఎన్ని ఎత్తుగడలెత్తాలో అన్నీ ఎత్తారు. కడకు అభిప్రాయ సేకరణ అనే బూటకంతో మొరార్జీని గద్దె నెక్కించారు. ఒక 'హరిజన' నాయకుడు ఈ దేశానికి ప్రధానికాగల అవకాశం మొట్టమొదటిసారిగా కల్గిందీ అప్పుడే; చేజారిపోయిందీ అప్పుడే. ఆ 'కుట్ర' లో చరణ్‌సింగ్ కెంత పాత్రవుందో, జనసంఘకూ అంతటి బాధ్యతే ఉంది!

తర్వాత మొరార్జీ ప్రభుత్వ పతనానంతరం మరొక అవకాశం వచ్చింది. మొరార్జీ ప్రధానమంత్రిత్వానికి రాజీనామా యిచ్చినతర్వాత, పార్టీ నాయకత్వం నుంచి కూడా వైదొలగి వుండాలి. అది ప్రజాస్వామ్య సంప్రదాయం. కానీ ఆయన మొండికి పడ్డారు; ససేమిరా రాజీనామా చేసేదిలేదు పొమ్మని భీష్మించుకున్నారు.

—కొరవ 12వ పేజీలో


## పూర్ణా డిపార్టుమెంటల్ స్టోర్సు

సుబేదారుపేట ( మిద్దెపైన ) నెల్లూరు.

ప్రఖ్యాతిచెందిన అధునాతన వస్త్రాలయం

—న్యూ యియర్, సంక్రాంతి పండుగలకు—

పలువిధములైన నూతన డిజైనులతో మిమ్ములను ఆదరముతో ఆహ్వానించుచున్నది.

మంచి తరుణము! సరసమయిన ధరలు!

—ప్రత్యేకముగా—

| | |
|---|---|
| కటావ్ మిల్లువారి అమ్మిచీర | రూ 143-00 |
| అంబరు చీర | 140-00 |
| యింటిమేట్ చీర | 135-00 |
| మొనికా చీర | 114-00 |

ఇవిగాక స్విస్, షర్టింగులు, ఎన్నోరకముల ప్యాంటు బిట్లు వచ్చివున్నవి.

ఈ పై తెలిపిన నిర్ణీత రేట్లకే పై ప్రఖ్యాతి రకములు విక్రయించబడును. ఇవికాక నైలక్సు, టెరీన్, టెరికాటన్, ప్రైస్, రంగూన్ వాయిలు మొదలగు ఇతర రకములు వచ్చివున్నవి.

చిన్నపిల్లల రెడీమేడ్ దుస్తులు ప్రత్యేక ఆకర్షణ.

ఒకసారి దర్శించండి! ఈ సదవకాశమును వినియోగించండి!

## YUSUFF DRESSES

## యూసఫ్ డ్రెస్సెస్

19, బలగం వెంగళరావు బిల్డింగ్స్

ట్రంకురోడ్డు - నెల్లూరు

ఫోన్ : 1896

పలువిధములైన రెడీమేడ్ దుస్తులు, గౌన్లు, మాక్సీలు, మిసీఫ్రాక్స్, ప్రైస్‌లాన్, బెల్ బాటమ్స్, టెరీ సూట్స్, మైరేట్ ట్రౌసర్స్, లంగాలు, బనియన్లు, స్కూల్ యూనిఫారములు నర్సరీ రకములు, అధునాతన డిజైనులలో వివిధ పరిమాణాలలో అందుబాటులో లభించును. కిడ్స్ లుంగీలు, మైరేట్ ట్రౌసర్స్ మా ప్రత్యేకత.

హోల్‌సేల్ ధరలకుకూడా మావద్ద లభించును.

ఒకసారి విచ్చేయండి!

# మెజారిటీ ఎంత? దీనినిగూర్చే అందరి ఊహ- ఫలితాలనుగురించి చర్చేలేదు!

ఒంగోలు, నెల్లూరు, తిరుపతి నియోజక వర్గాలలో గెలుపు ఎవరిది అనే సందేహం ఎవ్వరికీ కలగడంలేదు; ఇందిరా కాంగ్రెసు దే నని ధృవపడిపోయింది. ఇప్పుడు జనం పూహాగానమంతా ఇం. కాం. అభ్యర్థులలో ఎవరికి ఎంత మెజారిటీ, మెజారిటీలో మొగ్గరిలో ఎవరు ముందు మిగులు తారు అనేదానిమీదనే. ఇది అతిశయోక్తి కాదు, యథార్థం.

కామాక్షయ్యా, పెంచలయ్యా ఎవరు మెజారిటీలో ఎవరు ఫస్టో చెప్పలేముకాని, పులివెంకటరెడ్డి మాత్రం మూడవవాడు గానే వుండబోతాడు. కాని ఆయన మెజారిటీ గత పర్యాయంకంటె (80 వేలు) ఒక్క ఓటుకూడా తగ్గబోదని ఖచ్చితంగా చెప్పవచ్చు.

ప్రతి నియోజక వర్గానికి ఇన్‌చార్జిగా ఒక మంత్రి వున్నారు. కాని శ్రీ జనార్దన రెడ్డి మాత్రం ఈ మూడు నియోజక వర్గాలకు బాధ్యత వహించి వీటిమీద కేంద్రీకరించారు. ఈ పదిహేను జంవైరోజుల నుండి ఆయన రెండుకాళ్ళు ఒకచోటపెట్టకుండా, రాత్రిపగలు తేడాలేకుండా మడిగారి పర్యటన జరుపుతూ అప్పైరవు గాం వుతున్నారు. అతనిలోని చైతన్య శక్తి, నిర్మాణకౌశలం, అనితరసాధ్యమైన ఓపిక ఈ ఎన్నికలలో పరిపూర్ణంగా వినియోగమయ్యాయి. ఆయనకు కనపడుతున్నది ఇందిరాగాంధీ; స్థానిక అభ్యర్థులు కాదు. అందువల్లనే అతను శ్రమను లెక్క-చేయకుండా పనిచేయగలుగుతున్నాడు. అవసరము, అవకాశము కలిగితే ఎంత ఎత్తుకైనా జనార్దనరెడ్డి ఎదగగలడని

ఒంగోలు
నెల్లూరు
తిరుపతి

నిరూపించుకుంటున్నాడు. అతని శ్రమ వృధాపోదు; దానికి తగిన ఫలితం లభిస్తుంది.

మూడు నియోజక వర్గాలలో కొత్తగా చెప్పదగిందేమీ కనపడడంలేదు. అయినా స్థూలంగా సమీక్షిస్తాం.

## ఒంగోలు

జనతాపార్టీ భక్తవత్సలరెడ్డిని అభ్యర్థిగా చెయ్యడంలో ముఖ్యోద్దేశ్యం ఏ. సి. సుబ్బారెడ్డిపేరు వుపయోగించి ఎక్కువ ఓట్లు పొందవచ్చునని. ఒంగోలు పార్లమెంటు నియోజక వర్గంలో ఒంగోలు, సంతనూతలపాడు తప్ప, తక్కిన నియోజక వర్గాలన్నీ నెల్లూరుజిల్లాకు సంబంధించినవే కాబట్టి ఏ. సి. పేరు ఎక్కువ ప్రయోజనకారి కాగలదని వారు ఆశించారు. మంచినీటివసతి విషయంలో ఏ. సి. ఒంగోలుకు ఎంతో మేలు చేశాడు. అందువల్లనే ఎన్నికలో ఆయనపేరు ఎక్కువగా వుపయోగింపబడుతున్నది. భక్తవత్సలరెడ్డిని జనతా అభ్యర్థి అని కాకుండా ఏ. సి. సుబ్బారెడ్డి కుమారుడుగానే ఎక్కువగా ప్రచారం జరుగుతున్నది. పోస్టర్లు, కరపత్రాలు అన్నిట్లో ఏ. సి. సుబ్బారెడ్డి కుమారుడుగానే భక్తవత్సలరెడ్డి పరిచయం చేయబడుతున్నాడు. పూర్వమైతే ఏ. సి. కీర్తి ఎంతగానో వుపయోగపడివుండేదికాని; కాలంమారింది, ఓటర్లధోరణి మారింది. కాబట్టి ఆనాటి ప్రచారపద్ధతి పరిశాన్నిస్వదు ఓటర్లు పార్టీ లకుకాకుండా వ్యక్తిగతంగా నాయకులకు ఓట్లువేసేరోజులకి వచ్చారు. ఎవరుచెప్పినా, ఎన్నిచెప్పినా ఇందిరమ్మ ఓట్లు ఇందిరమ్మకు పడితీరుతాయి. అవిషయంలో

—కొరవ 10 వ పేజీలో

# మనుబోలు బైపాస్ రోడ్డును బైపాస్‌చేసేస్థితికల్పించారు- వాహనాలపన్ను విధించి!

దాదాపు నాలుగైదేళ్ళుగా వాహనాల రాకపోకలు సాగుతున్న మనుబోలు బైపాస్‌రోడ్డుకు ఇటీవలనే నెలనుంచి టోల్‌వసూలు ప్రవేశపెట్టారు. బైపాస్ రోడ్డు నిర్మాణానికీ, నిర్వహణకు చాలా ఎక్కువ ఖర్చు అయిందట; హైవేస్‌శాఖకు నష్టం వస్తుందట; ఆ నష్టాన్ని పూడ్చుకో డానికి వాహనాలు పన్ను చెల్లించాలట. అదికూడా రూపాయి, రెండు రూపాయలు కాదు; తొమ్మిది రూపాయలట.

మనుబోలు బైపాస్‌రోడ్డు ఇంచుమించు ఒకమైలు పొడవు వుంటుందేమో; దానికి తొమ్మిది రూపాయలు రుసుం చెల్లించ మనడం ఎంత సబబుగా వుందో చూడండి. అంత అపరాధం చెల్లించే బదులు పాత రోడ్డులోనే, మనుబోలు గ్రామంగుండానే రాకపోకలు సాగిస్తారుకదా! అన్నదానినే చేస్తున్నారు. బైపాస్‌రోడ్డుకు టోల్ విధించడం మొదలు పెట్టినతర్వాత, బస్సులు, లారీలు సరికదా, కిరాయి కార్లుకూడా ఆ రోడ్డు మొహమైనా చూడడం లేదు. అన్నీ మనుబోలు ద్వారానే రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ నెలరోజుల్లో పదో అయితే ఏ నాలుగైదు వాహనాలో బైపాస్ రోడ్డులో వెళ్ళివుంటాయి. అవికూడా టోల్ సంగతి తెలియక వెళ్ళి అపరాధం చెల్లించి వుంటాయి. హైవేస్‌శాఖవారు ఎందుకోసమైతే టోల్ విధించారో ఆ ఉద్దేశం నెరవేరకపోవడమే కాదు, ఆ బైపాస్ రోడ్డే నిరుపయోగమవుతుంది.

మనుబోలుద్వారావెళ్ళేరోడ్డు ఇరుగ్గా వుంది. గ్రామంమధ్యనుంచి వెళ్ళడం, రోడ్డు సంకుచితంగా వుండడంవల్ల బైపాస్‌రోడ్డు అవసరమైంది. పైగా పట్టణంలో మనుబోలువద్ద ఏదు ఏరోజు గాంధీ పారి దంటే, ఇక రాకపోకలన్నీ బంద్ ఈ బైపాస్‌వేసినతర్వాత ఈ ఇబ్బందులు తొలగి హాయిగా వుందికదా అనుకొంటే తుగ్లక్ వ్యవహారంమాదిరి టోల్ వెయ్యడం మొదలుపెట్టడం, రాకపోకలు పాత దారి ప్రకారం తయారయ్యాయి.

## జిల్లా వార్తలు

మనుబోలు బైపాస్‌రోడ్డు అవిధంగా నిరర్థకమైపోగా, గూడూరుకు తెలుగుగంగరోడ్డే గతి అయింది. మొన్న నవంబరు వర్షాలకు గూడూరు వద్ద ఏరు పొంగడంతో కాజ్‌వే తెగిపోయింది. అంతే, అప్పటినుంచి బైపాస్ రోడ్డులోనే రాకపోకలు. నెల్లూరునుంచి గూడూరు వెళ్ళాలన్నా, గూడూరు నుంచి నెల్లూరు రావాలన్నా, అక్కడ ముద్దచేయడం తప్ప నోట్లో పెట్టుకున్నట్లు, ఒక చుట్టు తిరిగి రావాలి. దీపావళి రెండు గజాల రోడ్డు తెరిచినచో గనుక ప్రయాణికులకు ఎన్నో ఇబ్బందులు పెడుతున్నారు.

రోడ్డు బైపాస్‌రోడ్డు ప్రజల సౌకర్యా

—కొరవ 7 వ పేజీలో




దేశ సుస్థిరతకు, ప్రజాస్వామ్య పరిరక్షణకు

# ఇందిరాకాంగ్రెస్‌కే మీ ఓటు

నెల్లూరు లోక్‌సభ నియోజకవర్గ

ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి

## శ్రీ డి. కామాక్షయ్యగారికి

'హస్తం'

గుర్తుపై

మీ ఓటు ముద్రవేసిగెలిపించ ప్రార్థన

పోలింగు తేదీ : 6-1-80

(SPACE DONATED)



ఇటీవల జొన్నవాడ కామాక్షితాయి కోటి కుంకుమార్చనకు వచ్చిన ముఖ్యమంత్రితో దేవాలయం ట్రస్టుబోర్డు అధ్యక్షుడు సామంతు సుబ్బారెడ్డి, మీదియు మిర్రిగేషన్ మంత్రి కందుల ఓబులరెడ్డి, జి. కాం. అధ్యక్షుడు వేమారెడ్డి రామచంద్రారెడ్డి, ముఖ్యమంత్రి వెనుక ఎమ్మెల్సీ గునుపాటి రామచంద్రారెడ్డి.

# జిల్లావార్తలు

(5 పేజీ కొరవ)

రం కాపీ ప్రయత్నాదాయంకోసం కాదు. మినుటోల బైపాస్‌రోడ్డుమీద లోల్ ను వెంటనే తొలగించి, రాకపోకలకు సౌలభ్యం కల్గించడం అవసరం. అట్లానే గూడూరువద్ద ఆ చిన్నరిపేరు వెంటనే చేయించి, చుట్టుతిరిగే ఇబ్బంది తొలగించడం కూడా అవసరమే.

### గోగులపల్లె గోడు

మేనెల తుఫానుకు దావుదెబ్బతిన్న కోస్తా గ్రామాలలో కోవూరు తాలూకా గోగులపల్లె ఒకటి. అయితే తుఫాను సహాయ కార్యక్రమాలవల్ల ఏ ... గమూ పొందలేకపోయిన గ్రామమిదే నని గోగులపల్లె సర్పంచ్ శ్రీ కిర్తి రామయ్య వాపోతున్నారు.

తుఫానుతో పాటువచ్చిన కొద్దిపాటి ఉప్పెనవల్ల ఇక్కడ పొలాలన్నీ ఉప్పు పేరుకొనిపోయాయి. ఉప్పుపట్టిన పొలాలకు ప్రభుత్వం యిస్తానన్న సహాయం మాత్రం ఈనాటివరకు అందలేదట. ఈ ఉప్పును రైతులే ఎట్లాగో శంటాలుపడి తొలగించుకున్నారు. అయితే, ఈసదివల్ల సరైనవర్షాలు లేకపోవడంవల్ల నారుపేతలు మొదలయ్యేవ్వటికి డిసెంబరు సగభాగం గడచిపోయిందని, అందువల్ల కనిగిరి రిజర్వాయర్ నీటిని ఈ ఏడాది మార్చివరకు యివ్వాలని ఆప్రాంత రైతులు కోరుతున్నారు.

### కిరోసిన్ కొల్ల!

గూడూరు రైల్వేస్టేషన్ దగ్గర ఒకరోజీది గూడ్సు రైలు పట్టాలు తప్పి, మూడు కిరసనాయిలు ట్యాంకర్లు ప్రక్కకు ఒరిగిపోయాయి. వీటిలో 78 వేల లీటర్ల కిరోసిన్ వుంది అది తెలియగానే గూడూరీయులు ఏదో కొల్లబోయినట్లు ఎగబడి, ఎవరికివారు దొరికినంత కిరోసిన్‌ను ఇంటికి చేరవేసుకున్నారు. అసలే ఈమధ్య కిరోసిన్ దొరకక యమయాతనలు పడుతున్నారేమో, ఈ ట్యాంకర్లు వారికి లడ్డులాగా దొరికాయి. జనం జాతరలాగా విరగబడి వచ్చారు. అంతమంది అన్ని బకెట్లలో ముంచుకపోయినా, ఇంకా ఎంతో కిరసనాయిలు నీళ్ళమోరీ క్రింద పారిందట.

వీరికి కరెంటుది ఇంకొకగోడు. తూర్పు గోగులపల్లె, చంద్రశేఖరపురం మజరా గ్రామాలన్నిటికీ నాలుగేళ్ళ క్రిందట కరెంటు స్తంభాలు నాటారట. అంతే, అప్పటినుంచి ఇప్పటివరకు తీగెలువేయడంకాని, కరెంటు ఇవ్వడంకాని చేయలేదట. తుఫానుకి వేసిన స్తంభాలు కాస్తవిరిగి పడిపోయాయట. అధికారులు ఈ గ్రామస్థులకు న్యాయంచేయాలి. ★

### జనవాణి

(3 వ పేజీ కొరవ)

గ్రామాధికారులకు జి. ఓ. ప్రకారం ఇంక్రిమెంట్లుబదులు ఈ ఇన్‌సెన్‌టివ్‌లుఇవ్వాలి.

ఈ విషయంలోన్నతాధికారులకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్నాం కానీ, ప్రయోజనం కన్పించలేదు. గ్రామాధికారులంటే ప్రభుత్వానికెందుకు ఇంత చిన్నచూపు.

నార్తురాజుపాళెం — కె వి నాగేశ్వరరావు ★

(6వ పేజీ కొరవ)

యోపతి మెడికల్‌కాలేజి పెట్టదలుంచే శ్రీ ఆర్. ఎల్. రెడ్డి రెండులక్షలరూపాయల విరాళం ఇస్తానన్నారట. మంత్రి హయగ్రీవాచారిగారికి వ్రా... అతీగతీలేదట. దాని కోసం కృషిచేయడం అవసరమని ఆయన కోరారు.

హోమియోపతి వైద్యం రోజురోజుకు పాపులర్ అవుతున్నది. దీర్ఘవ్యాధులను ఎత్తిందనే ప్రసిద్ధివచ్చింది మెదడువాపుకు హోమియోపతిలోని 'బెల్లోనా' మందు దివ్యంగా పనిచేస్తున్నదని చెప్తున్నారు. ఆ వైద్యానికి మంచిభవిష్యత్తున్నట్లుంది.

రిటైర్డ్ పోస్టుమాస్టర్ శ్రీ పి. లక్ష్మీపతిరావు సందనసమర్పణం చేశారు. బాలాజీ హోమియోస్టోరుకు మా అభినందనలు.

### పసిబిడ్డ దుర్మరణం

నవాబుపేటలో 1 తేది మధ్యాహ్నం ఎకశ్రీ రవి అనే ఆరేండ్ల పసిబిడ్డను పద్మారావుగో నందున బౌన్‌ట్రిప్పి పొట్టన పెట్టుకొన్నారి. ఆ పిల్లవాడు ఐసుక్రీం కోసం రోడ్డుదాటుతుండినాలట. ఈ బస్సు వాయువేగంతో వచ్చి అతనిని గుద్దింది. అంతటితో ఆగక ఒక రిక్షను కొట్టి, ప్లాట్‌ఫారం ఎక్కి ఆగింది. రిక్షవాడికి చేయి విరిగిందట.

### ప్రమాదం

కో ఆపరేటివ్ బ్యాంకు సమీపాన 31 తేది ఉదయం ఉద్యోగి సురేష్‌రాజు అనే పాతికేళ్ళ యువకుడు లారీ క్రిందపడి అక్కడికక్కడే చనిపోయాడు. పాపం, అతను సైకిల్లో రోడ్డు దాటబోయాడట. అంతలో లారీ దూసుకవచ్చి కొట్టేసింది. సురేష్‌రాజు హోటల్ క్లీనరట.

లారీలను టౌన్‌లోకి రానివ్వకూడదనే నిబంధనను పోలీసులు నిర్లక్ష్యంచేశారా?

### అభ్యుదయ వేదిక

దేశంలో దాదాపు వెయ్యిమంది రాజకీయ ఖైదీలు సంవత్సరాల తరబడి ఎట్లాంటి న్యాయవిచారణ లేకుండా అక్రమంగా జైళ్ళలో మ్రగ్గుతున్నారని ఇటీవల అమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థ ప్రకటించింది. ఆ అక్రమ నిర్బంధాలకు నిరసనగా టౌన్లో మేదావుల సదస్సు 'అభ్యుదయ వేదిక' 30 తేది ప్రదర్శన, సభ జరిపింది. ప్రదర్శన సుమారు వంద మందితో సక్రమంగా, హుందాగా జరిగింది.

తర్వాత టౌనుహాల్లో అభ్యుదయవేదిక అధ్యక్షుడు శ్రీ ఎం. వస్తాభిరామరెడ్డి అధ్యక్షించిన సభలో రాదిస్తం దేశ కమిటీ సభ్యుడు, పౌరసత్వ హక్కులకోసం నిరంతరం పోరాడుతున్న నెల్లూరీయుడైన హైదరాబాదు ప్రముఖ న్యాయవాది శ్రీ కె. జి కన్నాభిరామన్ మాట్లాడారు.



బిందెల, బక్కెట్లలో ఆయిల్ టాంకర్ల నుండి కిరసనాయిలు ముంచుకపోతున్న గూడూరీయులు.

### నెల్లూరు బజారు

| | |
|---|---|
| మొలగొలుకులు (పాతవి) | 1250-00 |
| ,, (క్రొత్తవి) | 850-00 |
| మసూరి | 825-00 |
| జి. ఇ. బి. | 800-00 |
| 2508 | 1200-00 |
| బంగారు (8 గ్రా) సవర | 1024-00 |
| వెండి (10 గ్రా) | 58-00 |

★

WANTED
STENO - TYPIST
With minimum Two Years Experience
Contact Box No: 288
c/o Zamin Ryot, Nellore

ఆకర్షణీయమైన
బాంబే డైయింగ్ బెడ్‌షీట్లకు
త్వరపడండి!
ఫోన్ : 885
విమల్ శిల్క్ హౌస్
Specialists for Latest
SUITINGS & SHIRTINGS
కాపువీధి :: నెల్లూరు
విమల్ సఫారి సూట్స్ మా ప్రత్యేకత!

మీ మోటార్ వాహనములకు
లూకాస్ బ్యాటరీలు
ఎల్లప్పుడూ వాడండి




—సేల్స్ అండ్ సర్వీస్—
సాయినాథన్ అండ్ కంపెనీ
నెల్లూరు
స్థాపితం : 1939
ఫోన్ : 78

బజాజ్
వాటర్ హీటర్లు



సేల్స్ అండ్ సర్వీస్
బాబు
ఎలక్ట్రానిక్స్
నెల్లూరు
ఫోన్ : 1212

మీ పాప అనారోగ్యముగా ఉన్నదా?
అధర్వణ సమ్మతంగా ప్రాణప్రతిష్ఠ చేయబడిన- బాలగ్రహ, బాలారిష్ట నివారణ హనుమత్కవచయంత్రం యివ్వబడును. వివరములకు పోస్టుద్వారాకాని, స్వయంగా కాని సంప్రదించండి.
డాక్టర్ కె. సుబ్రహ్మణ్యం
ఏర్వేపల్లి - నెల్లూరు తాలూకా

20% ప్రత్యేక తగ్గింపు
సంక్రాంతి పండుగ సందర్భమున
2-1-80 నుండి 14-1-80 వరకు
20 పైసలు తగ్గింపు ఇవ్వబడును
ఎమ్మిగనూరు చేనేత సహకార వస్త్రవిక్రయశాల
ట్రంకురోడ్డు - నెల్లూరు

### జమీన్‌రైతు చందా

| | |
|---|---|
| సంవత్సర చందా | రు 25-00 |
| 6 మాసములకు | రు 13-00 |
| విడిప్రతి | రు 0-50 |

# శ్రమజీవుల వాస్తవజీవితానికి జీవితవాస్తవాలకు ప్రతిబింబం

# కాలా పత్థర్

*

బీహార్ రాష్ట్రంలో అదొక ఊరు. నిజానికది ఊరుకాదు_ఒక కార్మికవాడ. అక్కడంతా బొగ్గుగనులు, ఆ బొగ్గుతోనే పొద్దుగడిచే వేలాది కార్మికులు అక్కడ బతుకులు వెళ్ళదీస్తుంటారు. మురుగు కంపుకొట్టే వీధులు, వాటిల్లో క్రిక్కిరిసిన ఇరుకు ఇళ్ళు. ఆ ఇళ్ళల్లో వెలుగు చొరబడదు. వారి జీవితాలవలెనే ఆవి కూడా చీకటి గుయ్యారాలు. వారికి కడుపునిండా తిండిలేదు. రోగం వస్తే మందు వుండదు. పిల్లలకు చదువులేదు.

ఇవేకాదు_ఆ నిర్భాగ్య కార్మికులకు అసలికి ప్రాణరక్షణకూడా లేదు. ఎప్పుడు ఏ దుర్ఘటన జరిగి చెత్తిన పడుతుందో, ఎప్పుడు ఏ ప్రాణం హరీ మంటుందో తెలియని స్థితి, అన్యాయపు బ్రతుకులు వారివి.

ఆ గనియజమాని ధనపిశాచి. అక్కడి బొగ్గులాగే అతడి గుండెకూడా నల్లబారిపోయింది. తన గనిలో పనిచేసే కార్మికులపట్ల అతనికి ఈషణ్మాత్రపు ప్రేమ ప్రదయకూడాలేవు. అతడిదృష్టిలో వారు పశువులకంటే హీనం.

ఈనేపథ్యంలో, బొగ్గుగని కార్మికుల జీవనపోరాటాన్ని చిత్రించిన చిత్రం 'కాలా పత్థర్'. విడుదలైనప్పటినుంచే నాకు హిందీ చిత్రాలమీద ఒకవిధమైన దురభిప్రాయం వుండేది. 'హైక్లాస్ కమర్షియల్' చిత్రాలుగాతప్ప వీటికి ఇంకొకరూపమే లేదని అనుకొంటుండేవాణ్ని. ఈచిత్రం చూశాక నా దురభిప్రాయాన్ని కొద్దిగా సడలించడం అవసరమేమోననిపిస్తుంది.

నిజానికిది ప్రయోగాత్మక చిత్రమేమీ కాదు. తారలతో, భారీ పెట్టుబడితో, భారీసెట్టింగులతో భారీగా నిర్మించిన వ్యాపారచిత్రమే. కాని, వ్యాపార మసాలాలనడుమ కొద్దిగానైనా వాస్తవచిత్రం ప్రదర్శించాలనే తపన కన్పడుతుంది చిత్రంలో. అదే చిత్రానికి ప్రాణం పోసింది.

అన్యాయాన్ని సహించలేని కార్మికుడు విజయ్, ఆపదలో వున్నవారికి చేతనైన సేవ చేయాలని ఆ గని ఆస్పత్రిలో చేరిన డాక్టర్ సుధ, కార్మికశ్రేయస్సుకోసం ప్రాణం ఇచ్చే ఇంజనీరు రవి. గనికార్మికుల జీవితాన్ని వక్రపంథాపట్టించి ఎదుకవరదాలని ప్రయత్నించే జర్నలిస్టు _ ఇవి ఈ చిత్రంలో ప్రధానపాత్రలు. వీరికితోడు దొంగ మంగళ్, ధ్యాన్సర్ చెన్నా. ఈ పాత్రల చుట్టూ కథ తిరుగుతుంది.

సమాజంలో దోపిడీకి గురయ్యేది ఎప్పుడూ శ్రామికవర్గమే. చట్టాలపేరిట ఎన్ని, తుపాకీ బాయ్‌నెట్లు చూపి శ్రామికులను ఆణగద్రొక్కడం దోపిడీదారులకు వెన్నతోపెట్టిన విద్య. అయితే ఓర్పుకు కూడా హద్దు వుంటుంది. సహనం కోల్పోతే పిల్లికూడా ఎదురు తిరుగుతుంది. అప్పుడు తుపాకులకు వెరపని కాలం ఉదయించే రోజు కొంటుంది. అంతదాకా గడ్డిపోచలవలె కన్పించిన కార్మికులే, సంఘటితమై ఎదురు తిరుగుతారు. వారి పదఘట్టనల క్రింద దోపిడీదారుల వర్గం నలిగిపోతుంది, నుజ్జు నుజ్జయిపోతుంది.

అదే చూపించాడు_దర్శకుడు యష్ చోప్రా_ఈ చిత్రంలో. కార్మికుల శ్రేయస్సును పట్టించుకోని యజమాని ధనదాహంవల్ల ఎందరో కార్మికులు ప్రమాదాలకు గురవుతుంటారు. అదేమని అడిగినా జవాబుండదు. ప్రమాదాలనివారణకు చర్య అసలేలేదు. గని యజమాని ధనదాహానికి పరిమితిలేకుండా పోతుంది. ఒక స్థాయి తర్వాత గనిని త్రవ్వితే, ప్రక్కనే వున్న నీటి ప్రవాహం విరుచుక పడ్తుందని, దాని

ప్రసాద్

వల్ల కార్మికులు అసంఖ్యాకంగా జలసమాధి అయిపోయే ప్రమాదం వుందని తెలిసికూడా గని యజమాని గనిని త్రవ్విస్తాడు. అనుకున్నట్టే, ప్రవాహం విరుచుకపడ్తుంది. విజయ్, రవి, దొంగ_మంగళ్ ప్రయత్నాలవల్ల కొందరు ప్రాణాలతో బయట పడినా, ఎందరో ఆ గనిలో సజీవసమాధి అయిపోతారు. పిచ్చికోపంతో జనం గని యజమానిని చితక బాదుతారు.

ఈ చిత్రంలో ఇంకొక అంశంకూడా అస్పష్టంగానే అయినప్పటికీ చిత్రించారు. సంఘటితంగా, సమైక్యంగా నిలబడి తమకు అన్యాయం చేస్తున్న యజమాని వర్గాన్ని ప్రతిఘటించడానికి బదులు, చిన్న చిన్న పంతాలు, పట్టింపులతో, తమలో తాము పోట్లాడుకోవడం, సమైక్య శ్రామిక శక్తిని, బలహీనపరచడంకూడా ఇందులో చూపబడింది. శ్రామికులందరి ప్రయోజనాలకు కృషిచేస్తున్న తోటి కార్మికుడు విజయ్, రవిలమీద పగబట్టి వారిని చంపడానికి ప్రయత్నంచేసే కార్మికులు కొందరు ఈకథలో చోటు సంపాదించారు.

ఇట్లా, శ్రమజీవుల వాస్తవజీవిత చిత్రణలో దర్శకుడు మాత్రప్రాయంగానైనా

—తరువాయి 11 వ పేజీలో

# ఫోటోగ్రఫీలోని విభిన్న ధోరణులకొక నమూనాగా నెల్లూరు ఫోటో ఎగ్జిబిషన్

నెల్లూరు కెమెరాక్లబ్ డిసెంబరు 23వేది నుంచి 25 దాకా టి. వి. యస్. కల్యాణ సదన్లో నిర్వహించిన అరవ అఖిలభారత ఛాయాచిత్ర ప్రదర్శనను ఫోటోగ్రఫీలో ఈనాడు వ్యక్తమవుతున్న అనేకానేక నూతన ధోరణులు, ప్రయోగాలకు, నైపుణ్యాలకు ఒక చక్కని నమూనాగా పేర్కొనవచ్చు. 'అఖిలభారత' అన్నది కేవలం అలంకారప్రాయంగా చేర్చుకున్న మాటకాదు. నిజంగానే ఇది అఖిలభారత స్థాయిలో జరిగిన ఎగ్జిబిషన్. ఈ ప్రదర్శనకు దేశం నాలుగు చెరగులనుంచి 388 ఛాయాచిత్రాలురాగా, వాటిలోంచి గుణ నిర్ణేతలు ఎంపికచేసిన 138 చిత్రాలనుమాత్రం ప్రదర్శించారు. ఫోటోగ్రఫీలో అంతర్జాతీయ ఖ్యాతిగడించిన కాశీనాథ్, టి.ఎల్.ఎ. పెరుమాళ్ళు, వసంత్ వంగ్వే, ఓ.పి. శర్మ, కె. జి. మహేశ్వరి, బి. ఎల్.ఎస్. దేవ్, శ్రీమతిచిత్రాంగదశర్మ తదితరుల ఛాయాచిత్ర నైపుణ్యాన్నిచూచే అవకాశం నెల్లూరీయులకు కల్పించిందీ ఎగ్జిబిషన్.

ఈ ప్రదర్శన మొత్తంమీద చిత్రమైన విచిత్రంగా చెప్పుకోదగినవి హాస్య రసాత్మక పాత్రికలున్నాయి. కాశీనాథ్ తీసిన 'నాదకి'లో అమాయకమైన నవ్వు, 'ఈ ... వారిలో' పసిహావకళ్ళలోని భయం ... మనుగుణ్ణిచేస్తుంది. కె. దెపర్టీ 'మోహ...' ప్రాచీన ఆయిల్ పెయింటింగా అనిపిస్తుంది. ఓ.పి.శర్మ 'మౌనబాధ'లో పెయింటర్ గలో మాత్రమే సాధ్యమయ్యే భావాన్ని ఫోటోగ్రఫీతో సాధించారు; ఒక విధంగా కెమెరాను జయించారు. కెమెరాకు ఎన్నో పరిమితులున్నాయి. వాట్ని త్రోసిరాజని, తాను చెప్పదలచుకున్నది స్వేచ్ఛగా చెప్పగల్గడం ఈ ఛాయాచిత్రకారుని విశిష్టత.

మనదేశంలో ఫోటోగ్రఫీ నిన్న మొన్నటిదాకా - అమాటకొస్తే ఈ నాటికి కూడా-కళలవారి పంక్తిబిడ్డగా వుంది; అప్పమైన కళావారమే ఆశయంగా గానసాగుతూంది. ఇప్పుడిప్పుడే ఆ ధోరణి మారి, ఛాయాచిత్రకారుల దృష్టి సమాజంమీద, సామాన్యుని జీవితంమీద కూడా ప్రసరి

—తరువాయి 11 వ పేజీలో

కొత్తది
నల్లది
శక్తిగలది సూపర్

అమోఘమైన టాప్-సీల్ వాడని శక్తికి రుజువు.




20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.
ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది.
మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త
నిప్పో
సూపర్ బ్యాటరీ

సాంకేతిక నైపుణ్యం, జపాన్ దేశపు నేషనల్ వారిది.
నిర్మాత : ఇండో నేషనల్.

# జనతా బండారం

(4వ పేజీ కొరవ)

ఆయన పట్టుదల పుణ్యమాఅని జనతా పార్టీ ప్రతిష్ఠ గంగపాలై పోయింది. అప్పుడు జనతాపార్టీలోని జనసంఘ విభాగం మొరార్జీని బలపరచింది. ఆ బలం చూచుకునే మొరార్జీ అంత మొండి పట్టుపట్టగల్గారు.

అప్పుడు మొరార్జీ పార్టీ నాయకత్వం నుంచి వైదొలగి వుంటే జగ్జీవన్‌రామ్ నాయకుడై వుండేవారు; ప్రధాని అయివుండే వారు. కానీ ఈ రెండవ అవకాశాన్నికూడా జగ్జీవన్‌రామ్‌కు దక్కనివ్వకుండాచేసింది; ఆయనకు నోటిదాకావచ్చిన ముద్దను నేలపాల్జేసింది జనతానాయకులే; 'హరిజనుడి' మీద అభిమానమో వల్లకాదో, అటుంచండి; అనాడైనా జగ్జీవన్‌రామ్‌ను ప్రధానిని చేసివుంటే 'హరిజను'డ్ని గద్దె ఎక్కించిన ఘనతమాది అని ప్రచారం చేసుకునే అవకాశం జనతాకు వుండి వుండేది. పైగా అప్పట్లో మొరార్జీ రాజీనామా చేసి వుంటినా, జగ్జీవన్‌ను ఏకగ్రీవంగా నాయకుడుగా ఎన్నుకునే ధోరణి జనతా పార్టీలో వ్యక్తంకాలేదు. మొరార్జీ రాజీనామా చేయడమంటూ జరిగితే, మేమూ వున్నాం నాయకత్వానికంటూ కొందరు పెళ్ళికొడుకులు తగుదునమ్మా అంటూ తయారయ్యారు. వారిలో సాక్షాత్తూ జనతా అధ్యక్షుడు చంద్రశేఖర్ కూడా ఒకరు కావడం దేన్ని సూచిస్తుందో ప్రత్యేకంగా వ్యాఖ్యానించనక్కరలేదు. దీన్నిబట్టి అనాడుకూడా జగ్జీవన్‌రామ్‌ను ప్రధానిని చేయాలనే సంకల్పం తూతూమాత్రంగానైనా జనతా నాయకులకు లేదన్నది స్పష్టం.

ఈ రెండేళ్ళలో ఒక 'హరిజనుడు' దేశానికి ప్రధాని అయ్యే అవకాశం రెండు సార్లు వస్తే, ఆ రెండిట్నీ వమ్ము చేయడమే



నెల్లూరు జనతా అభ్యర్థి
ఇందూరుపల్లి రమణయ్య

గాక, మళ్ళీ మూడవసారి దాన్నొక నినాదంగా, ఎన్నికల వాగ్దానంగా చేసుకుని ఓట్ల భిక్షకు వస్తున్న జనతా పార్టీని చూస్తుంటే ఎంత నిస్సిగ్గుమాలినతనమో అని పిస్తోంది. 1977లో లేకపోయిందా వీరికి తెలివి? 1979లో ఏమైపోయింది హరిజన వాత్సల్యం? తిరుగులేని బలం వున్నరోజుల్లోనే జగ్జీవన్‌రామ్‌కు మొండి చేయి చూపిన జనతాపార్టీ ఈసారి పట్టం కట్టబోతుందంటే నమ్మాలా? దేశం మొత్తమ్మీద పందస్థానాలైనా వస్తాయో రావోననే సందేహంగావున్న ఈ పార్టీ హరిజనుణ్ణి ప్రధానిచేస్తామన్న ప్రచారం ఎవర్ని నమ్మించడానికి? ఎవర్ని వంచించడానికి? చెయ్యగల్గినప్పుడు చెయ్యకపోగా ఎందుకు చెయ్యలేకపోయారో సంజాయిషీ ఇచ్చుకోవలసింది పోయి, 'ఇంకొక్కసారి గెలిపించు గజనాథా' అని భజనచేస్తూ- వీధుల్లోకి వస్తున్నారంటే దీని అంతరార్థమేమిటో తెలుసుకోలేనంతటి అమాయకత్వంలో ఓటర్లు వున్నారని అనుకోము.

అసలు ప్రజాస్వామ్యదేశంలో ఎన్నికలు వ్యక్తుల పరంగా, కులాలపరంగా జరగడం ఎంత హీనమో, ఎంత నీచమో చెప్పనక్కరలేదు. ఫలానా వ్యక్తిని ప్రధాని చేస్తామనిగానీ: ఫలానా కులానికి నాయకత్వం కల్పింపజేస్తామనిగానీ ప్రచారం చేస్తూ ఎన్నికల్లో పాల్గొనే స్థాయికి పార్టీలు దిగజారితే, ఈ దేశంలో ప్రజాస్వామ్యం తుక్కు-మూతపింపబడు వేస్తుందనడానికి వేరే నిదర్శనం అవసరంలేదు. పార్టీలు తమ పరిపాలనను ప్రజలముందుపెట్టి ఎన్నికల్లో పోటీ చేయాల్సిందికానీ, కులాన్ని ముందు పెట్టి ప్రచారానికి రావడమే సిగ్గుచేటు. జనతాపార్టీకి హరిజనులమీద అంతటి ప్రేమాభిమానాలు ఒలికిపోతుంటే. తాము అధికారంలోవున్న కాలంలో హరిజనోద్ధరణకు కంకణం కట్టుకొని వుండవచ్చుకదా? జనతా పాలనలో హరిజనులకేమాత్రం మేలు జరిగిందీ మనకు తెలుసు. కడకు హరిజనులకు రుణాలు ఇవ్వడంకూడా నిలిపి వేయమని బ్యాంకులకు ఆదేశాలిచ్చారు జనతా ప్రభువులు. తమకు ఓట్లు వెయ్యని హరిజనులమీద పగదీర్చుకోడానికి సైతం జనతా ప్రభువులు వెనుకాడలేదు.

తాము అధికారం చెలాయించిన కాలంలో హరిజనులకు ఇదుగో ఫలానా మేలుచేశామని నిర్దిష్టంగా చెప్పుకోనేందుకేమీ లేకపోవడంతో జగ్జీవన్‌రామ్‌ను ముందుకు నెట్టి, ఆయన్ని ప్రధాని చేస్తామని ప్రచారం సాగిస్తున్నారు జనతా నాయకులు. పోనీండి; వాళ్ళు చెప్పినట్టే జరుగుతుందనుకొందాం. జగ్జీవన్‌ను ప్రధాని చేస్తారనే నమ్మకంతోనే హరిజనులందరూ మూకుమ్మడిగా వారిమీద ఓట్లు గుద్దుతారనే అనుకొందాం. రెండుసార్లు జగ్జీవనును నిట్టనిలువునా ముంచేసిన ప్రబుద్ధులు మూడోసారి కూడా మోసంచేయరనే గ్యారంటీ ఏముంది? అలవాటుపడిన ప్రాణాలుకదా, మాట నిలబెట్టుకుంటాయనే నమ్మకమెక్కడుంది? పోనీ జగ్జీవన్‌రామ్‌కైనా వుందా వారిమీద అంతటి నమ్మకం?

పైగా ఒక హరిజనుణ్ణి ప్రధాని చేసినంతమాత్రాన ఈదేశంలో హరిజనుల సామాజిక ఆర్థిక దుస్థితలన్నీ తీరిపోరాయనుకోవడం అవివేకంతప్ప మరొకటి కాదు. జనతాపార్టీకి హరిజనులమీద నిజమైన అభిమానమేవుంటే, వారి జీవన పరిస్థితులు మెరుగుపర్చడానికి ప్రణాళికలువేసి వాట్ని ఓటర్లముందుంచాలి. అంతేకాని, ఒక్క జగ్జీవనును గద్దెనెక్కించేస్తే 'సర్వమంగళం' అయిపోతుందని జనాన్ని నమ్మమంటున్నారు జనతానాయకులు. హరిజనులు అంతటి అజ్ఞానాంధకారంలో వున్నారని అనుకోము.

చివర్న ఒక మాట-జనతా జగ్జీవన్‌రామ్ 'హరిజనుడా'? ఈ దేశంలోని కోట్లాది నిరుపేద హరిజనుల దౌర్భాగ్య జీవన పరిస్థితులను మనం ఆయనలో చూడగల్గుతున్నామా? హరిజనుల హీన దీన స్థితికి ఆయన ప్రతినిధా? ★



నెల్లూరు మార్క్సిస్టుపార్టీ అభ్యర్థి
టి. పి. దాసరాజు


## ఇండ్లప్లాటు అమ్మబడును

నెల్లూరు బిట్-II సరస్వతీ నగర్‌లో వున్న ఇండ్లప్లాట్లలో 16, 17 నంబరు ప్లాట్లు సుమారు 110 - 88 అంకణముల స్థలం అమ్మబడును.

—వివరాలకు—

N. GOPAL,
Nanji Reddy Layout,
Korena Agraharam,
Behind Rajaswari Talkies
HAL Bangalore - 560017



## జమీన్‌రైతు చందా

| | |
|---|---|
| సంవత్సర చందా | రు 25.00 |
| 6 మాసములకు | రు 13.00 |
| విడిప్రతి | రు 0.50 |



## సంక్రాంతి శుభాకాంక్షలతో

మీ శ్రీమతికి శ్రమతగ్గించండి!

మా స్వీట్సు వాడి ఇంటిల్లిపాది ఆనందించండి!

పండగలొస్తున్నాయి.... పిండివంటకాలశ్రమ మీకువద్దు! ఆ బాధ్యత మాకు వదిలెయ్యండి!

మధుర రుచులతో మీ ఇంటిల్లిపాదీ ఆనందించేట్లు చేయగలం!

మధురరుచుల సంగమం మురళీకృష్ణ

*

# మురళీకృష్ణ భవన్

స్వీట్సు సావరీస్ కూల్‌డ్రింక్స్

మద్రాసు బస్టాండు - నెల్లూరు

ఫోన్ : 2144


Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (AP)